



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి

సోమవారం 22 సెప్టెంబర్ 2025 5 పేజీలు




## పండుగల సీజన్‌కు ముందు..

# వినియోగదారులకు శుభవార్త

- పలు ఉత్పత్తులపై జీఎస్టీ తగ్గింపు
- ఇకపై 5%, 18% స్లాబులు మాత్రమే...
- పాలు ఉత్పత్తులు, బిస్కెట్లు, డ్రైఫ్రూట్స్ చవక
- రైతులకు ఊరట..ఎరువులు, విత్తనాలపై పన్ను తగ్గింపు
- చిన్న కార్లు, 350cc లోపు బైక్‌లపై పన్ను తగ్గింపు
- పాన్ మసాలా, టొబాకో ఉత్పత్తులు, షుగర్ డ్రింక్స్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

పండుగల సీజన్ రాకముందే వినియోగదారులకు ఊరట లభించింది. వస్తువుల ధరలు పెరుగుతున్న తరుణంలో జీఎస్టీ కౌన్సిల్ 56వ సమావేశం వినియోగదారులకు నిజమైన బహుమతిలా మారింది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన సెప్టెంబర్ 3న న్యూ ఢిల్లీలో జరిగిన ఈ సమావేశంలో, ప్రజల రోజువారీ జీవితానికి దగ్గరగా ఉన్న ఆహార పదార్థాలు, డైలీ యూజ్ ప్రొడక్ట్స్, ఎరువులు, ఆరోగ్య రంగం, కన్స్యూమర్ గూడ్స్, ఆటో సెక్టార్ వంటి అనేక విభాగాలపై పన్ను తగ్గింపులకు ఆమోదం లభించింది. ఇప్పటి నుండి కేవలం 5%,18% స్లాబులు మాత్రమే ఉండనున్నా యి. ఈ నిర్ణయాలు సెప్టెంబర్ 22 నుండి అమల్లోకి రానున్నాయి. దీంతో పాలు ఉత్ప త్తులు, బిస్కెట్లు, డ్రైఫ్రూట్స్, కిరాణా వస్తువులు, ఫుట్‌వేర్, టెక్స్టైల్స్, ఎరువులు, మెడికల్ డివైజ్‌లు వంటి ఎన్నో ఉత్పత్తులు చవకగా లభించనున్నాయి. మరోవైపు, పాన్ మసాలా, గుట్కా, సిగరెట్లు, షుగర్ డ్రింక్స్, ఏరేటెడ్ వాటర్స్ వంటి సిన్ గూడ్స్ మాత్రం మరింత ఖరీదు కానున్నాయి.

2లో

### ర్యాంకుల కోసం విద్యార్థుల జీవితాలతో

## ఆటలాడుతున్న కాకతీయ విద్యాసంస్థ...

- విద్యాసంస్థ చేసే ఇబ్బందులకు తాళలేక సంవత్సరానికి ఒక్కరు ఇబ్బందుల పాలు..
- విద్యాసంస్థ భవనంపై నుండి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డ విద్యార్థి...
- ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన..
- విద్యార్థి సంఘాల ఆందోళన...
- విద్యార్థి పరిస్థితి విషమం..



**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ర్యాంకుల సాధన కోసం ఏమీ తెలియని పసి విద్యార్థులను సంవత్సరానికి ఒకరు చొప్పున టార్గెట్ చేస్తూ బలి తీసుకుంటున్నారు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కాకతీయ విద్యాసంస్థలు... తాజాగా నిజామాబాద్ రూరల్ మండలంలోని ఖానాపూర్ గ్రామానికి చెందిన పాలాజీ, శిల్పల కుమారుడు సుమిత్ ఈ సంవత్సరం కాకతీయ విద్యాసంస్థలు 8వ తరగతిలో విద్యభ్యాసం కోసం ఈ సంవత్సరం విద్యార్థి తల్లిదండ్రులు పాఠశాలలో చేర్పించారు. అయితే ఈ శుక్రవారం ఎస్ఏ1, ఎస్ఏ 2 పరీక్షలు పాఠశాల (మిగతా 2లో)

## పేరు పెద్ద....నగరమంతా చెత్త!

- చెత్తకుప్పలతో నిండిపోయిన కామారెడ్డి పట్టణం
- నగరం నడి ఒడ్డున గుడి చుట్టూ చెత్త కుప్పలు
- పట్టించుకునే నాధుడే లేడా అని ముక్కు మూసుకుంటున్న పట్టణవాసులు

**సూర్య కామారెడ్డి టౌన్**

కామారెడ్డి పేరు చెప్పగానే హైవే రైల్వే.. అన్ని పట్టణాలకు సెంట్రల్‌గా.. తెలంగాణకు కేంద్ర బిందువుగా ఉన్నటువంటి ప్రదేశం.పేరు గొప్ప కానీ.. అలాంటి మున్సిపల్ నగరంలో పుట్టెడు చెత్తకుప్పలతో నిండిపోయిందని ప్రజలు వాపోతున్నారు.అసలే వర్షాకాలం.. ఆపైన జ్వరాల సీజన్ కావడంతో క్లీన్ అండ్ గ్రీన్ లేక అధికారుల పట్టింపు లేక ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. దీంతో మున్సిపల్ అధికారుల మీద కోపంతో పట్టించుకునే నాధుడే కరువయ్యాడా అని వాపో యారు.







# అంగన్వాడి కేంద్రంలో సమతుల ఆహారం.. సంపూర్ణ ఆరోగ్యం..!

**- ఐసిడిఎస్ సూపర్వైజర్ హారతి**

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని సాతల్లి బేస్ లోనీ అంగన్వాడి సెంటర్ లో టీచర్ నీలా రాణి ఆధ్వర్యంలో శనివారం సమతుల ఆహారం, సంపూర్ణ ఆరోగ్యం పై కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి శిశు సంక్షేమ శాఖ సూపర్వైజర్ హారతి, పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడారుసమతుల ఆహారం తోనే సంపూర్ణ ఆరోగ్యంగా వుంటారని అన్నారు. పోషణ మాసం కార్యక్రమం గురించి వివరించారు



బాలింతలు, గర్భిణీల కు వ్యక్తి గత పరిశుభ్రత, పోషకాహారం పై అవగాహన కల్పించారు. పోషకాహార లోపాన్ని నివారించేందుకే ప్రభుత్వం పోషణ మాసం కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. ప్రతి ఇంటిలో పోషణపై చైతన్యం కల్పించడమే ఈ మాసం ప్రధాన ఉద్దేశ్యమని నెల రోజుల పాటు ప్రభుత్వం సూచించి న విధంగా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం,ఇందిర అంగన్ వాడీ టీచర్ నీలా రాణి, ఆశ కార్యకర్తలు లావణ్య, మామిడి సవిత, వడ్ల సంధ్య తోపాటు అంగన్వాడిలో చదువుతున్న పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## పన్నుల సవరింపు పై హర్షం

**సూర్య వేల్పూర్**



కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ సవరించిన నూతన పన్నులపై బిజెపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వేల్పూర్ లోని మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వేల్పూర్ మండల అధ్యక్షుల బేల్దారి నవీన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సవరించిన జీఎస్టి సంస్కరణలు ముఖ్యంగా పేద మధ్యతరగతి ప్రజలకు ఊరటనిచ్చిందన్నారు. అలాగే రైతులకు కూడా పెట్టు బడి భారం తగ్గనుందన్నారు. ఎరువులు, డ్రిప్పు, వ్యవసాయ యంత్ర పరికరాలపై ,సున్నా శాతం జీఎస్టీ అమలు చేశారని రైతుల ఆదాయం పెంచడమే మన దేశ ప్రధాని మోడీ గారి ఉద్దేశమని అన్నారు. నిత్యవసర వస్తువులపై ఐదు శాతం జీఎస్టీ తగ్గడం పాల ఉత్ప త్తులపై సున్నా శాతం, వైద్య ఉపకరణాలు ఔషధాలపై ధరల తగ్గుదల, విద్యార్థులకు సంబంధించి స్టేషనరీ పైన జిఎస్టి తగ్గడం, సిమెంట్ పై 12 శాతం ఉన్న జీఎస్టీ ఇప్పుడు తగ్గడం వల్ల నిర్మాణరంగం అభివృద్ధి చెందు తుంది అన్నారు. దీనివల్ల మధ్యతరగతి చేతిలో డబ్బు మిగిలి ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బాల్కొండ అసెంబ్లీ కన్వీనర్ మల్కన గారి మోహన్, జిల్లా కార్యదర్శి నర్సారెడ్డి, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధనలు పాటించకపోతే ఊరుకోం

**సూర్య బోధన్**



రాష్ట్రంలోని అన్ని పాఠశాలలకు ఈ నెల 21 నుంచి అక్టోబరు 3 వరకు విద్యాశాఖ అధికారులు దసరా సెలవులు ప్రకటించారు. 13 రోజుల సెలవుల అనంతరం అక్టోబరు 4న బడులు పునఃప్రారంభమవుతాయి. అలాగే జూనియర్ కళాశాలలకు ఈ నెల 28 నుంచి అక్టోబరు 5 వరకు ఎనిమిది రోజుల దసరా సెలవులు ప్రకటించారని తెలంగాణ విద్యార్థి పరిషత్ బోధన్ డివిజన్ అధ్యక్షులు మిసాలే నాగేష్ అన్నారు. టీజీవీపీ ఆధ్వర్యంలో బోధన్ పట్టణంలోని ప్రైవేట్ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం బోధన్ పట్టణంలోని విద్యా సంస్థలు దసరా హాలిడేస్ డిక్లేర్ చేయాలని, అదేవిధంగా స్టడీ క్లాసులని అదనపు క్లాసులని విద్యార్థులకు ఇబ్బందులకు గురి చేయకూడదని ఇలా ప్రైవేట్ పాఠశాలలు దసరా హాలిడేస్‌లో అదనపు క్లాస్లులు నిర్వహిస్తే వారిపై ఫిర్యాదు చేయడం జరుగుతుందన్నారు. ప్రవేటు పాఠశాలలపై డిఇవో, డిఐఇవోకు ఫిర్యాదు చేస్తామన్నారు. గవర్నమెంట్ హాలిడేస్ ఇచ్చినప్పటికీ ప్రైవేటు పాఠశాలలు ప్రైవేట్ కాలేజీలు ప్రభుత్వ నిబంధనలు పాటించకపోతే వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులకు పిర్యాదు చేసి ప్రైవేట్ పాఠశాల ముందట ధర్నా నిర్వహిస్తామని, గుర్తింపు రద్దు అయ్యో వరకు పోరాటం కొనసగిస్తామన్నారు. కార్యక్రమంలో బోధన్ పట్టణ కార్యదర్శి వీరేష్, పీరాజీ, ఈర్బా, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం రామన్నపేట గ్రామంలోని శనివారం రాత్రి రెండు గంటల సమయంలో ఎలాంటి ప్రభుత్వా అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొని పోలీస్ స్టేషన్ తరలించి నట్లు మోర్తాడు ఏ ఎస్ఐ గోపాల్ తెలిపారు. రాత్రి వేళ రామన్నపేట వాగు నుంచి జాగిర్యాల్ వైపు వెళుతుం డగా పట్టుకున్నట్లు ఆయన తెలిపారు . కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ కి నివాళులు అర్పించిన ఎల్లారెడ్డి పద్మశాలీలు

**- మండల పట్టణ పద్మశాలి అధ్యక్షులు**

**- రవికుమార్, పద్మ పండరి**


**సూర్య ఎల్లారెడ్డి**



కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా ఎల్లారెడ్డి మార్కండేయ మందిరం లో ఆదివారం ఏర్పాటు చేసిన.ఆయన చిత్రపటానికి ఎల్లారెడ్డి పట్టణ పద్మశాలి అధ్యక్షులు విద్య రవికుమార్ నేత ఆధ్వర్యంలో పలువురు పద్మశాలి పెద్దలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎల్లారెడ్డి పట్టణ పద్మశాలి అధ్యక్షులు విద్య రవి కుమార్ నేతతో పాటు ఎల్లారెడ్డి మండల పద్మశాలి అధ్యక్షులు పద్మ పండరి నేత (న్యాయవాది) కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన తెలంగాణ ఉద్యమ పోరాటాలను స్మరించుకున్నారు, ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి పద్మ శాలి డివిజన్ అధ్యక్షులు దేవసాని పోశెట్టి నేత, ఎల్లారెడ్డి పట్టణ పద్మశాలి ప్రధాన కార్యదర్శి పద్మ కాశీరాం నేత, కోశాధికారి గూడ రామకృష్ణ నేత, ఉపాధ్యక్షులు నాగుల నర్సింలు నేత, జాయింట్ సెక్రెటరీ పద్మ బాలకిషన్ నేత, గుజ్జరి లక్ష్మీనారాయణ నేత, సెక్రటరీ తాటిశెట్టి శ్రీనివాస్ నేత, ముఖ్య సలహాదారులు నాగుల యాదగిరి నేత, డైరెక్టర్లు చిన్న శ్రీనివాస్ నేత తో పాటు పాండి పెద్ద మనుషులు షేర్ల రాజశేఖర్ నేత మొదలగువారు ఈ కార్యక్రమంలో పాల్గొని కొండా లక్ష్మణ్ బాపూజీ గారికి ఘనంగా నివాళులు అర్పించారు.

## శరన్నవరాత్రులకు సర్వం సిద్ధం

**సూర్య వేల్పూర్**



ప్రతి ఏటా జరగనున్న శరన్నవరాత్రులు లో భాగంగా ఈ ఏడు కూడా పూజలందుకోవడానికి దుర్గాదేవి మండపాలు సిద్ధమయ్యాయి. ఈ ఏడు నవరాత్రులు కాకుండా 11 రోజులపా టు అమ్మ వారు పూజలందుకొను ఉన్నారు. శరన్నవరాత్రు లకు సర్వ అలంకరణతో ముస్తాబవుతుంది. ఈ ఏడాది నవరాత్రులు సెప్టెంబర్ 22 నుండి ప్రారంభం కాగా ఈ సంవ త్సరం తొమ్మిది రోజులు కాకుండా పది రోజులు జరగడం విశేషం. చివరి రోజు విజయ దశమి కలిపి పండగ పండగ 11 రోజులు నిర్వహించను న్నట్లు పండితులు తెలిపారు. ఈసారి దుర్గమ్మ 10 అవతారాల రూపంలో దర్శనం ఇవ్వడానికి కారణమేంటంటే ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి తిథి వృద్ధి చెందుతుంది. దీంతో శరన్నవరాత్రులు 11 రోజుల పాటు జరు గుతాయి. ఇంతకుముందు ఇలాగే 2016లో 11 రోజులు పూజలు జరిగా యని పండితులన్నారు. ఇప్పుడు కూడా తిథి వృద్ధి చెందడంతో అమ్మవారిని కాత్యాయని దేవిగా అలంకరించనున్నారు. అయితే సెప్టెంబర్ 29న అమ్మ వారి జన్మ నక్షత్రం మూల నక్షత్రం రోజున సరస్వతి దేవి అలంకారన లో భక్తులకు దర్శనం ఇస్తారు. గ్రామాల్లోని ఏర్పాటు చేస్తున్న అమ్మవారి విగ్ర హాల వద్ద పూజలు చేయడానికి భక్తులు 11 రోజుల పాటు దీక్షలను స్వీకరించి అమ్మవారికి భక్తిశ్రద్ధలతో కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అలాగే పిల్లలకు సెలవు రోజులు కావడంతో గ్రామాల్లోని సందడి వాతా వరణం నెలకొంది. ఇట్టి కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహించ డానికి సిద్ధమయ్యారు.

## అర్చకుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**సూర్య- బిక్కనూర్**



అర్చకుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, రాష్ట్ర బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య అర్చక విభాగ అధ్యక్షుడు కొడకండ్ల రామగిరి శర్మ చెప్పారు. మండల కేంద్రానికి చెందిన ఆయనను ఆదివారం రాష్ట్ర బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య అర్చక విభాగ అధ్యక్షుడిగా నియమిస్తూ రాష్ట్ర బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య చైర్మన్ వెన్నంపల్లి జగన్మోహన్ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా రామగిరి శర్మ మాట్లాడుతూ, రాష్ట్రంలోని దేవాలయాల్లో పనిచేస్తున్న అర్చకుల సమస్యలను ప్రభుత్వ%శీ% దృష్టికి తీసుకెళ్ళి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా రామగిరి శర్మను అర్చకులు అభినందించారు..

## అమావాస్య రోజున అన్నదానం మహా పుణ్యం

**సూర్య కామారెడ్డి టౌన్**



అమావాస్య అన్న ప్రసాద సమితి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరము పితృదేవతలకు అమావాస్య( పెద్దలకుబియ్యం) రోజున కామారెడ్డి పట్టణంలో నిజాం సాగర్ రోడ్డులో “హరిత అన్న ప్రసాద సమితి” వారు అమావాస్య అన్నదాన కార్యక్రమం నిర్వహించారు , ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు కొమిరి శెట్టి గంగరాజు శీల వెంకటరాజ్యం రామకృష్ణ కస్ప ప్రశాంత్ అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## మారథాన్ రేస్ అంబాసిడర్ అశోక్ కు సన్మానం


**సూర్య వేల్పూర్**



ఆంధ్రప్రదేశ్ లో అక్టోబర్ 2 న స్వచ్ఛతన్ అమరావతి లో రన్నర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మారథాన్ కు రేస్ అంబాసిడర్ గా వేల్పూరు కు చెందిన గుగ్గిల్ అశోక్ ఎంపిక కావడంతో ఆదివారం రెడ్ రోజు ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ సీనియర్ సభ్యుడు గంగాధర్ గౌడ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో నిర్వహిస్తున్న మారథాన్ అంబాసిడర్ గా అశోక్ ఎంపిక కావడం గ్రామానికి ఎంతో గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ రోజ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అమావాస్య అన్నప్రసాద వితరణ సేవ సమితి ఆధ్వర్యంలో అన్నదానం

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలో ఆదివారం మహా లయ అమావాస్యను పురస్కరించుకొ ని, పట్టణానికి చెందిన అమావాస్య అన్న ప్రసాద వితరణ సేవాసమితి ఆధ్వర్యంలో స్థానిక గాంధీ చౌక్ వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నప్రసాద కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతి అమావా స్య రోజు అన్నదానం నిర్వహించడం జరుగుతుందని, ఇందులో భాగంగా ఆదివారం అన్నదానం నిర్వహించినట్లు, ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో పట్టణవాసులు తరలి వచ్చినట్లు వారు వివరించారు. ఈ కార్యక్రమంలో అమావాస్య అన్న ప్రసాద సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

## పార్టీలకతీతంగా కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి

**సూర్య కామారెడ్డి టౌన్**



కొండా లక్ష్మణ్ బాపూజీ 13 వ వర్ధంతి వేడుకలను, కామారెడ్డి పట్టణ ంలో పార్టీలకు అతీతంగా నగరం లోని నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు, తను చేసిన సేవలు స్మరించుకున్న పద్మశాలి సంఘం నాయకులు, కామారెడ్డి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బిజెపి మరియు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు .

# అంతర పాఠశాలల క్రీడోత్సవాలలో ఓవరాల్ ఛాంపియన్స్..

**సూర్య ఇందూర్**

ఈనెల 16, 17 &18 తేదీలలో ఆలూరు పాఠశాలలో నిర్వహించినటువంటి 69వ SGF ఆలూరు మండల అంతర్ పాఠశాల క్రీడోత్సవా లలో జడ్.పి.హెచ్.ఎస్. కల్లెడ విద్యార్థులు వివిధ క్రీడాంశాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి,1) మార్చ్ పాస్ట్ లో 2వ స్థానము, 2)జూనియర్ గర్ల్స్ కబడ్డీలో మొదటి స్థానము,3) సబ్ జూనియర్ బాయ్స్ వాలీబాల్ లో మొదటి స్థానము,4) సబ్ జూనియర్ బాయ్స్ ఖో ఖో లో మొదటి స్థానము, 5)జూనియర్ గర్ల్స్ ఖో ఖో లో రెండవ స్థానము, 6)జూనియర్ గర్ల్స్ వాలీబాల్ లో రెండవ స్థానము, 7)జూనియర్ బాయ్స్ కబడ్డీలో రెండవ స్థానము, 8)సబ్ జూనియర్ బాయ్స్ కబడ్డీలో రెండవ స్థానము, 9) సబ్ జూనియర్ గర్ల్స్ కబడ్డీలో రెండవ స్థానము, సబ్ జూనియర్ గర్ల్స్ ఖో ఖో లో రెండవ స్థానము, మరియు జూనియర్ బాయ్స్ షాట్ పుట్ విభాగంలో హరి కుమార్ 2వ స్థానము గెలుపొంది,



ఈ టోర్నమెంట్ మొత్తంలో అత్యధిక బహుమతులు గెలుపొంది ఓవరాల్ ఛాంపియన్షిప్ గా కల్లెడ పాఠశాల, ఆలూరు మండల అంతర పాఠశాల క్రీడోత్సవాలలో వరుసగా రెండవసారి ఓవరాల్ ఛాంపియన్స్ గా నిలవడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు ఎస్. ఆర్. నాగరాజు గారు తెలియజేయడం జరిగింది. ఆలూరు మండల స్థాయి అంతర్ పాఠశాల క్రీడోత్సవాలలో జడ్పీహెచ్ఎస్ కల్లెడ విద్యార్థులు సాధించిన విజయాలకు గాను, వివిధ క్రీడాంశాలలో పాల్గొన్న క్రీడాకారులను మరియు అందుకు ప్రోత్సహించినటువంటి కల్లెడ పాఠశాల PD పింజ సురేందర్ ను పాఠశాల ఆవరణంలో అభినందన సభ ఏర్పాటు చేసి అభినందించడం జరిగినది ఈ సందర్భంగా గ్రామస్తులు మరియు గ్రామ ప్రతినిధులు యువజన సంఘాల నాయకు లు, క్రీడాకారులను అభినందించడం జరిగింది మరియు పాఠశాల PD పింజ సురేందర్ గారిని ఘనంగా సన్మానించడం జరిగిందని, మరియు గ్రామంలో గెలుపొందిన బహుమతులతో విద్యార్థిని విద్యార్థులు మరియు గ్రామస్తులు విజయోత్సవ ర్యాలీని నిర్వహించడం జరిగిందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, లింగయ్య, పవన్ కుమార్, అరుణోదయ, సురేఖ, సునీత, సాగర్, నాగభూషణం, సునీల్ రావు, గీతా, శ్రీ వేణి మరియు గ్రామస్తులు, గ్రామ ప్రతినిధులు, యువజన సంఘ నాయకులు పాల్గొన్నారు.

## అభినందించిన గ్రామస్తులు

**సూర్య- నవీపేట్**



యంచ గ్రామానికి చెందిన బొల్లారం లింగంగౌడ్, శశికళ దంపతుల ఏకైక సంతానమైన డాక్టర్ సతీష్ ఇటీవల విదేశాలలో ఎంబీబీఎస్ పూర్తి చేశారు. చిన్ననాటి కలలను సహకారం చేసుకుని, వైద్య విద్యను పూర్తిచేసి డాక్టర్ గా పట్టా పొంది ఆదివారం గ్రామానికి వచ్చిన డాక్టర్ సతీష్ కు గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. గ్రామానికి చేరుకున్న వైద్య విద్యార్థి ముందుగా భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం గ్రామస్తులు శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ. మారుమూల గ్రామం రైతు కుటుంబంలో పుట్టి మొక్కవోని దీక్షతో వైద్య విద్యను పూర్తి చేయడం గ్రామానికి ఎంతో గర్వకారణమని, సంకల్పం బలంగా ఉంటే లక్ష సాధన కష్టం కాదని నిరూపించి గ్రామానికి పేరు ప్రతిష్టలు తీసుకొచ్చినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. పేదలకు వైద్య సేవలు అందించి. పలువురికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. డాక్టర్ సతీష్ మాట్లాడుతూ. తనకోసం తన తల్లిదండ్రులు పడ్డ కష్టాలను, త్యాగాలను గుర్తు చేసుకుంటూ సక్రమ మార్గంలో నడిపించినందుకు ఎప్పటికీ వారికి రుణపడి ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను సాధిస్తాం

**- మజ్దూర్ జనతా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు రాపల్లి శ్రీనివాస్**

**సూర్య ఇందూర్**



సామాజిక తెలంగాణ సాధనే లక్ష్యంగా కార్మికులకు రైతులకు రైతు కూలీలకు సంఘటిత అసంఘటిత రంగాల కార్మికులకు చేతి వృత్తి కార్మికులకు నెలసరి ఉద్యోగులకు అన్ని శ్రామిక వర్గాల ప్రజలకు పేద మధ్యతరగతి ప్రజలకు ఆర్థిక సంక్షేమం కోసం ప్రభుత్వ బడ్జెట్లో ఏటా 25% ఆర్థిక వాటా సాధనే లక్ష్యంగా మజ్దూర్ జనతా పార్టీ ఏర్పడిందని రాపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. శ్రమజీవుల రాజ్యాధికారం కోసం కార్మిక శ్రామిక రైతు కూలీల అన్ని రంగాల కార్మికులు ఒకటవ్వాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు.కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి పురస్కరించుకొని ఘన నివాళులు అర్పించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ఎంపిటిసి జడ్పిటిసి కౌన్సిలర్ కార్పొరేటర్ అభ్యర్థులను మజ్దూర్ జనతా పార్టీ పోటీలో నిలుపుతుందని రాపల్లి శ్రీనివాస్ తెలిపారు. అలాగే కార్మికులు శ్రామికులు రైతులు రైతు కూలీలు యువత ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాలని పార్టీ తరఫున సాదర ఆహ్వానం పలుకుతున్నామని రాపల్లి శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంజేపీ నాయకులు సుదర్శన్,బొడ్డు గంగాధర, రాజేందర్,మురళి తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప భక్తునికి అరుదైన గౌరవం

**సూర్య- నవీపేట్**



నందిగాం గ్రామానికి చెందిన పడాల రవీందర్ గౌడ్ ను అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ రాష్ట్ర ఈసీ సభ్యునిగా ఆదివారం ప్రకటించారు. సభ్యునిగా ఎన్నికైన ఆయనను జాతీయ అధ్యక్షులు అయ్యప్ప దాస్, రాష్ట్ర అధ్యక్షులు టీవీ పుల్లంరాజు, రాష్ట్ర కమిటీ సభ్యుల సమక్షంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు పుల్లం రాజు మాట్లాడుతూ. అనతి కాలంలోనే సుమారు 21 కమిటీలు వేసి ఏబి, ఏపీ సంఘ అభివృద్ధికి కృషి చేసిన రవీందర్ ను అభినందించారు. ఆదిలాబాద్ జిల్లాను జాతీయ కమిటీ సమక్షంలో తనకు దత్తత ఇచ్చి అభివృద్ధి చేయాల్సిందిగా ఆదేశించారు. తలపై నమ్మకం ఉంచి ఆదిలాబాద్ జిల్లాను తనకు దత్తత ఇచ్చి అభివృద్ధి చేయాలని కోరిన జాతీ య కమిటీకి రవీందర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ సంఘ అభివృద్ధి కోసం తనవంతుగా అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమ ంలో నిర్మల్ జిల్లా అధ్యక్షులు సునీల్ గురు స్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షులు జంగం రమేష్, రాష్ట్ర ఈసీ మెంబర్ పుట్టి కృష్ణ, మండల బ్రాంచ్ అధ్య క్షులు రచ్చ ఆదినాథ్, ఈసీ మెంబర్లు చల్ల నాగేష్, నిఖిలేష్ తో పాటు అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

## 35వ రాష్ట్రస్థాయి కబడ్డీ బాలబాలికల పోటీలకు బహుమతులు, క్రీడదుస్తువులను అందజేత

**సూర్య ఇందూర్**



35వ రాష్ట్ర స్థాయి కబడ్డీ బాలబాలికల పోటీలకు NRI M.సూరజ్ తన వంతుగా క్రీడస్ఫూర్తి తో సుమారు 70,000 విలువ చేసే బహుమతులను విజేతలకు స్పాన్సర్ గా చెయ్యడానికి ముందుకు వచ్చారు.అలాగే చింతకింది ఉదయ్ కుమార్ (సాఫ్ట్వేర్) తనవంతు గా 150 స్పోర్ట్స్ డ్రెస్ లను అంపైర్స్ కు , వాలంటీర్లకు మరియు వ్యాయామ ఉపాధ్యాయులకు స్పాన్సర్ చేస్తానని ముందుకు రావడం జరిగింది . ఇట్టి కార్యక్రమం లో నిజామాబాద్ కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె.గంగాధర్ రెడ్డి , జాయింట్ సెక్రటరీ జె రాజకుమార్ రెడ్డి , సమ వెంకట్ రెడ్డి మాజీ M.P.P మోహన్ రెడ్డి , మోతె గంగారెడ్డి, శ్యామ్, అశోక్ రెడ్డి , వ్యాయామ ఉపాధ్యాయులు ప్రేమ కుమార్ , అనురాధ , గణేష్ , శ్రీకాంత్, మధు,సాయిలు మరియు సీనియర్ క్రీడాకారులు శ్రీనివాస్ , అతిథి పాల్గొన్నారు.

## బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలి

**సూర్య- బిక్కనూర్**



రాష్ట్ర సాంప్రదాయ పండుగ అయిన బతుకమ్మ ఉత్సవాలను ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని, సీనియర్ నాయకుడు మహమ్మద్ అబ్దుల్ సలాం సూచించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ బతుకమ్మ, దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని, బతుకమ్మల నిమజ్జన ప్రాంతాలను పంచాయతీ కార్యదర్శులు శుభ్రం చేసి, చెరువుల ప్రాంతంలో ప్రత్యేక లైట్లను ఏర్పాటు చేయాలని పంచాయతీ కార్యదర్శులను ఆయన కోరారు. నేటితరం వారికి మన సాంప్రదాయాలను గౌరవించేలా బతుకమ్మ ఉత్సవాలను జరుపుకోవాలని, పట్టణ ప్రజలకు బతుకమ్మ పండుగ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు

## కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళి

**సూర్య బాల్కొండ /ముప్కాల్**



తెలంగాణ స్వాతంత్ర సమరయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతికి ఘన నివాళులను ఆదివారం పద్మశాలి సంఘ రెండవ పంథా సభ్యులు నిర్వహించారు. ఆయన చేసిన సేవలను మాజీ ఎంపిటిసి పెంటు గంగాధర్ కొనియాడారు .ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు దుంపేటి లక్ష్మి రాజ్యం, జీవన్, సుదర్శన్,చిన్నయ్య,జిల్లా కార్యదర్శి గురుడు దయానంద్, మాజీ సర్పంచ్ దాసరి నర్సింగ్ దాస్, మాజీ ఎంపిటీసీ పెంటు గంగాధర్, జ్ఞానేశ్వర్,జోగు నరేందర్, , జోగు అనిల్ కుమార్, పెండెం జీవన్, షేర్ల సత్యారావు, గుండారం రమేష్, ఎల్లప్ప, నర్సయ్య, శ్రీనివాస్, గంగాధర్ పాల్గొన్నారు.

## పితృదోషాల నివారణకై శనేశ్వరస్వామికి విశేషపూజలు

**సూర్య కామారెడ్డి టౌన్**



పితృదోషాల నుంచి విముక్తి కోసం ఆదివారం పెద్దల అమావాస్య సందర్భంగా కామారెడ్డి శ్రీశనైశ్వరాలయం వద్ద పెద్ద ఎత్తున భక్తులు విశేషపూజలు నిర్వహించారు. శనైశ్వరస్వామికి ఇష్టమైన 19 ప్రదక్షణలు చేసి నువ్వుల తైలంతో అభిషేకం నిర్వహించారు. భక్తుల సౌకర్యం కోసం ఆలయ కమిటీ తరఫున ఉచితంగా నువ్వుల తైలం, పూజ ద్రవ్యాలను అందిస్తున్నట్లు ఆల య కమిటీ ప్రతినిధులు లింగాగౌడ్, రవీందర్రెడ్డి, యాద అనిల్ కుమార్ , పాత ధర్మారాజు లు అన్నారు. అనంతరం పెద్దల కోసం అర్చకులకు సాహిత్య దానం చేశారు.

## ప్రమాదకరంగా విద్యుత్తు తీగలు

**సూర్య- నవీపేట్**



మండల కేంద్రంలో గల స్టేషన్ ఏరియా పరిధిలో బాసర ప్రధాన రహదారి పొడవున విద్యుత్ తీగలు అత్యంత ప్రమాదకరంగా అతి తక్కువ ఎత్తులో వేలాడుతున్నాయి. విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించి సరిచేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. కంటికి కనిపించకుండా పిచ్చి మొక్కల మధ్యలో వేలాడుతున్నాయి. మను షులు, మూగజీవులు విద్యుత్ ప్రమాదానికి గురయ్యే అవకాశాలు ఉన్నాయ ని తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులు వెంటనే చర్యలు తీసుకోకపోతే తీవ్ర ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని హెచ్చరించారు.

## రక్తదానం చేసే వారికి గుండె జబ్బులు,క్యాన్సర్ వచ్చే అవకాశాలు తక్కువ

**- ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు**

**కామారెడ్డి**



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స నిమిత్తం ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో పట్టణానికి చెందిన మురికి రాజు మానవత దృక్పథంతో స్పందించి రక్తాన్ని అందజేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ చేసిన సర్వేల ప్రకారం ప్రతి సంవత్సరం రక్తదానం చేసే వారికి గుండెచెప్పుడు క్యాన్సర్,కొలెస్ట్రాల్ వంటి వ్యాధులు వచ్చే అవకాశాలు తక్కువగా ఉన్నాయి అని తెలియజేయడం జరిగిందని అన్నారు. దేశవ్యాప్తంగా అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి సకాలంలో రక్తం అందకపోవడంతో ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందని, మానవతదృక్పథంతో స్పందించి రక్తదానానికి ముందుకు రావాలని అన్నారు రక్తదానం పైన ఉన్న అపోహలను విడనాడాలని సూచించారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంబరాన్నంటేలా బతుకమ్మ సంబరాలు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రత్యేకంగా నిలిచే బతుకమ్మ సంబరాలు ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాలలో అంగరంగ వైభవంగాప్రారంభమయ్యాయి. శనివారం సాంస్కృతిక కమిటీ ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.విజయ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై బతుకమ్మ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ కే.విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రకృతి సౌందర్యాన్ని పెంచే పండుగ బతుకమ్మ అని, తెలంగాణ మహిళల సాంస్కృతిక జీవితంలో ఒక భాగం అని, ప్రపంచమంతా పూలతో దేవుని



పూజిస్తే, పూలనే దేవునిగా పూజించే ఒక విశిష్ట పండగని, తెలంగాణ అస్తిత్వం బతుకమ్మలోనే ఉందని అన్నారు.తరువాత విద్యార్థినులు, మహిళా అధ్యాపకులు రంగు రంగుల పూలతో బతుకమ్మను పేర్చి అలంకరించిన బతుకమ్మల చుట్టూ లయబద్ధంగా అడుగులు వేస్తూ, వలయాకారంగా తిరుగుతూ సంప్రదాయబద్ధమైన బతుకమ్మ పాటలు పాడుతూ ఉత్సాహంగా పాల్గొన్నారు.చివరిగా భక్తిశ్రద్ధలతో కళాశాల కొలనులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె. కిష్టయ్య, డాక్టర్ శ్రీనివాసరావు,డాక్టర్ ఏ సుధాకర్, జయప్రకాష్,విశ్వప్రసాద్, రాజ్ గంభీర్ రావు, చంద్రశేఖర్ గౌడ్, మహిళా సాధికారిక కన్వీనర్ శ్రీవల్లి, మహిళా అధ్యాపకులు మానస, శారద, , రాజశ్రీ,స్వాతి శ్రీలత, ఉమాదేవి, మహిళా ఆఫీస్ సిబ్బంది అధిక సంఖ్యలో విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## అమ్మవారి విగ్రహం కోసం, భక్తుని భారీ విరాళం

**సూర్య కామారెడ్డి టౌన్**



పట్టణంలోని ఎన్జార్ గార్డెన్ వెనుకాల గల శ్రీజయదుర్గ వైద్యనాథేశ్వరస్వామి దేవాలయం అమ్మవారి విగ్రహం కోసం పట్టణానికి చెందిన వ్యాపారి చిట్టిమల్లి జగదీశ్వర్-పద్మ దంపతులు రూ.లక్ష 51వేల రూపాయలు విరాళంప్రకటించారు. పిత్రు అమావాస్య సందర్భంగా ఆదివారం విశేష పూజల అనంతరం జగదీశ్వర్-పద్మ దంపతులు స్వచ్ఛందంగా విరాళం ప్రకటించడం పట్ల ఆలయ కమిటీ ప్రతినిధులు యాద అనిల్ కుమార్, పాత ధర్మారాజు, ప్రభాకర్, నవబోతు శ్రీనివాస్, కే నగేష్ తదితరులు శాలువతో సన్మానం చేసి జ్ఞాపికను అందజేశారు.

## నిజాంసాగర్ 8 గేట్ల ద్వారా
# కొనసాగుతున్న నీటి విడుదల

**సూర్య నిజాంసాగర్**



నిజాంసాగర్ ప్రాజెక్టు 8 వరద గేట్ల ద్వారా 54,772 క్యూసెక్కుల నీటి విడుదల కొనసాగుతోంది. ప్రధాన కాలువ ద్వారా 1000 క్యూసెక్కుల నీటి విడుదల కొనసాగుతోంది. ప్రాజెక్టు లోకి ఎగువ భాగంలో నుండి 59,601 క్యూసెక్కుల వరద నీరు ఇన్ ఫ్లో గ వచ్చి చేరుతున్నట్లు నీటిపారుదల శాఖ ఏఈఈ అక్షయ్ తెలిపారు. ఆదివారం సాయంత్రానికి ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం సామర్థ్యం 1405 అడుగులకు గాను 1403.91 అడుగుల నీరు నిలువ ఉందని, టీఎంసీ లలో 17.80 టీఎంసీ లకు గాను 16.23 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు ఆయన తెలిపారు. ప్రాజెక్టు నీటితో నిండివుండి నిండు కుండల జలకళలాడుతోంది. ఆదివారం సెలవు దినం కావడంతో ప్రాజెక్టుపై పర్యాటకుల సందడి నెలకొంది. ప్రాజెక్టు దిగువ పరివాహక ప్రాంత ప్రజలు మంజీరాలోకి వెళ్ళ వద్దని, అప్రమత్తంగా ఉండాలని ఆయన ప్రజలకు సూచించారు. ప్రాజెక్టులోకి వరద నీరు పెరిగితే మరిన్ని గేట్లు ఎత్తే అవకాశం ఉందన్నారు.

## కాకతీయ స్కూల్ భవనం నుండి దూకిన విద్యార్థికి న్యాయం చేయాలి

**- పి డి ఎస్ యూ**

**సూర్య ఇందూర్**



రెండు రోజుల క్రితం కాకతీయ స్కూల్ యమునా క్యాంపస్ లో 8 వ తరగతి చదువుతున్న విద్యార్థి మూడు అంతస్తుల నుండి దూకడం జరిగింది దవడకు కాలుకు తీవ్ర గాయాల య్యాయి, విద్యార్థి చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నాడని విద్యార్థికి సంబంధించిన పూర్తి వైద్యం యాజమాన్యం భరించాలని పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. నిజామాబాద్ నగరంలో పి డి ఎస్ యూ బృందం విద్యార్థి చికిత్స పొందుతున్న ప్రవేటు ఆస్పత్రిలో విద్యార్థిని పరామర్శించి ఆస్పత్రి బయట పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విద్యార్థి FA- 2 పరీక్షల్లో చిట్టీలు కొడుతున్నాడని టీచర్స్ మానసికంగా వేధించటం వలన విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించాడని,ధనార్జనే ధ్యేయంగా స్కూల్స్ నడుపుతూ లక్షల రూపాయలు విద్యార్థుల నుంచి వసూలు చేస్తూ, విద్యార్థులకు సౌకర్యాలు రక్షణ కల్పించడం లేదని, మూడు నాలుగు అంతస్తుల ఉన్న భవనాలకు సేఫ్టీ గ్రిల్స్ జాలీలు పెట్టడం లేదని , స్కూల్ భవనం నుండి దూకిన విషయాన్ని బయటకు పొక్కకుండా జాగ్రత్త పడ్డారని, సంబంధిత విద్యాశాఖ అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని విద్యార్థికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ నాయకులు మనోజ్, సాయి కిరణ్, ప్రసాద్, సాయి చరణ్,రాజు పాల్గొన్నారు.

## కార్మికుల ఐక్యత. హక్కులు ఆత్మగౌరవం

**- భవన నిర్మాణ కార్మిక అధ్యక్షుడు సాయిబాబా**

**సూర్య ఎల్లారెడ్డి**



నెలవారి అమావాస్య సెలవు రోజు ముఖ్య కార్మికుల సమావేశం ను ఆదివారం భవన నిర్మాణ కార్మిక అధ్యక్షుడు సాయిబాబా ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో కార్మికులు పాల్గొన్నారు భవన నిర్మాణ కార్మిక అధ్యక్షుడు. సాయి బాబా మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు. ఇస్తున్నందుకు ప్రతి నిజమైన.కార్మికుడు లేబర్ కార్డు కలిగి ఉండాలనీ. నిర్మాణ.కార్మికులకు న్యాయం జరుగుతుందనీ అన్నారు. కష్టజీవులకు. శ్రమ పడే నిజమైన కార్మికులకు లేబర్ కార్డు లేనందున రేషన్ కార్డులు కార్మికుని బ్యాంక్ బుక్ రెండు ఫోటోలు తీసుకొని రావలని కోరారు ఎల్లారెడ్డి మండలానికి సంబంధించిన.వన్ని కార్డులు ఉన్నాయి. ఎంతమందికి. లెవ్వు నిర్మాణ పనిచేసే.రంగాల కార్మికులు. కలిసి మెలిసి. పోరాడాలి.అని అన్నారు ఈ కార్యక్రమంలో స్థానికగా . భవన నిర్మాణ. కార్మికులు పాల్గొన్నారు

## అమావాస్య రోజున అన్నదానం మహా పుణ్యం

**సూర్య కామారెడ్డి టౌన్**

అమావాస్య అన్న ప్రసాద సమితి ఆధ్వ ర్యంలో ప్రతి సంవత్సరము పితృదేవత లకు అమావాస్య( పెద్దలకుబియ్యం) రోజున కామారెడ్డి పట్టణంలో నిజాం సాగర్ రోడ్డులో "హరిత అన్న ప్రసాద సమితి" వారు అమావాస్య అన్నదాన కార్యక్రమం నిర్వహించారు , ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు కొమిరి శెట్టి గంగరాజు శీల వెంకటరాజ్యం రామకృష్ణ కస్స ప్రశాంత్ అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో

**సూర్య వేల్పూర్**



నేటి నుంచి బతుకమ్మ సంబరాలు ఘనంగా జరగనున్నాయి. మొదటగా ఎంగిలి బతుకమ్మ కార్యక్రమాన్ని ప్రారంభించి చివరిగా సద్దుల బతుక మ్మతో సంబరాలను ముగిస్తారు. అయితే బతుకమ్మ పండుగ కు ఖచ్చితమైన చారిత్రాకమైన ఆరంభం తెలియదు. కానీ దీని వెనుక అనేక కథలు ప్రచారంలో ఉన్నాయి. ముఖ్యంగా ఇది పరాంబికులతో అనే కుటుంబంతో సంబంధం కలిగి ఉంటుంది. బతుకమ్మ అనేది జీవితాన్ని ఆశ్రయించు అని అర్థం వచ్చే పదం. ఇది తెలంగాణకు ప్రత్యేకమైన స్థితిత్వ దేవత అయిన గౌరీదేవిని పూజించడాన్ని సూచిస్తుంది .ఈ పండుగ వ్యవసాయము ప్రకృతి ఆరాధనతో ముడిపడి ఉన్నది .అయితే ఈ బతుకమ్మకు సంబంధించి కొన్ని ప్రాచుర్యం పొందిన కథలు ఉన్నాయి. వేలనరాత కథ ఒకప్పుడు వెళ్ళనరాతానే రాణి ఉండేదని ఈమె మట్టితో చేసిన బతుకమ్మను సముద్రంలో నిమజ్జనం చేసిందని అందరూ అంటుంటారు .శివుడికి లేని పార్వతి మల్లికార్జున స్వామికి బతుకమ్మ ఉండేదని ఆమె బతుకమ్మను పూజించేదని ఈ కథలో పార్వతి లేకుండా శివుడు వేరొకరితో ఉంటాడని కవులు విశ్లేషించారు. బతుకమ్మ అనే పదం బృహదమ్మ ఇది తల్లి దేవతలను సూచిస్తుంది. ఈ పదమునుంచే బతుకమ్మ వచ్చిందని పూర్వీకుల నమ్మకం. బతుకమ్మ ప్రకృతి ముఖ్యంగా భూమి నీరు చెట్లు పువ్వులు మరియు మానవుల మధ్య అనుబంధాన్ని తెలియజేస్తుందని ఒక నానుడి. ఈ పండగ మహిళల ద్వారానే జరుపు కునే పండుగ ఇది స్త్రీల సజీవత్వాన్ని పుణ్యాన్ని మరియు వారు పోషక స్వభావాన్ని గౌరవిస్తారనేది అభిప్రాయం. పండుగ సమయంలో మహిళలు గుంపులు గుంపులుగా కలుసుకొని పాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ ఆనందంగా గడుపుతారనేది ఆది నుంచి వస్తున్న సాంప్రదాయం. బతుకమ్మ పండుగ తెలంగాణ రాష్ట్ర సంస్కృతికి సాంప్రదాయాలకు ప్రత్యేకంగా నిలుస్తుంది. తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమైన ఈ పండుగ ప్రజల సాంఘిక జీవనంలో కీలకపాత్ర పోషిస్తుందని చెప్పవచ్చు.

## కందకాల తవ్వకం - గిరిజనులు అడ్డగింత

**సూర్య మోపాల్**

మోపాల్ మండల్ కులస్పూర్ తండా అటవీ ప్రాంతంలో కొందరు అటవీ భూమిని చదును చేసిన విషయం తెలిసి సరిహద్దుల వెంట కందకాలు తవ్వే%శీ%దుకు ఆశాఖ అధికారులు చర్యలు చేపట్టగా గిరిజనులు అడ్డుకున్నారు. పొక్లెనర్ వాహనాన్ని మహిళలు చుట్టు ముట్టి ముందుకు కదలనీయలేదు సమాచారం అందుకున్న సీఐ సురేష్ కుమార్ ఎస్ఎచ్వో సుస్మిత ఎఫ్ఆర్వో రాధిక ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గిరిజనులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు అటవీ భూములను ఆక్రమించే వారిపై పెట్టే కేసులు తదితర అంశాలపై అవహగాహన కల్పించారు. అయినప్పటికీ వారు సదమీరా అనడంతో పోలీసుల రక్షణలో కొంత వరకు కాంద తీశారు. అటవీ భూమి చదును చేసి కబ్జాకు పాల్పడిన 9 మందిపై అటవీ శాఖ సెక్షన్ ప్రకారం కేసు నమోదు చేసినట్లు ఎఫ్ఆర్వో రాధిక తెలిపారు. సెక్షన్ అధికారి సాయికుమార్, బీట్ అధికారులు శశిధర్, షర్మిల, సురేష్, లింబాద్రి, బేస్ క్యాంప్ సిబ్బంది రవి బీమా తదితరులు పాల్గొన్నారు

## పార్టీలకతీతంగా కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి

**సూర్య కామారెడ్డి టౌన్**

కొండా లక్ష్మణ్ బాపూజీ 13 వ వర్ధంతి వేడుకలను, కామారెడ్డి పట్టణంలో పార్టీలకు అతీతంగా నగరం లోని నాయకులు పూలమా లలు వేసి నివాళులర్పించారు, తను చేసిన సేవలు స్మరించుకున్న పద్మశాలి సంఘం నాయకులు, కామారెడ్డి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బిజెపి మరియు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు .

## అర్చకుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**సూర్య- బిక్కనూర్**

అర్చకుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, రాష్ట్ర బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య అర్చక విభాగ అధ్యక్షుడు కొడకండ్ల రామగిరి శర్మ చెప్పారు. మండల కేంద్రానికి చెందిన ఆయనను ఆదివారం రాష్ట్ర బ్రాహ్మణ సేవా సం ఘ సమాఖ్య అర్చక విభాగ అధ్యక్షుడిగా నియమిస్తూ రాష్ట్ర బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య ఛైర్మన్ వెన్నంపల్లి జగన్మోహన్ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా రామగిరి శర్మ మాట్లాడుతూ, రాష్ట్రంలోని దేవాలయాల్లో పనిచేస్తున్న అర్చకుల సమస్యలను ప్రభుత్వ%శీ% దృష్టికి తీసుకెళ్ళి, సమస్యల పరి ష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా రామగిరి శర్మను అర్చకులు అభినందించారు.

## మారథాన్ రేస్ అంబాసిడర్ అశోక్ కు సన్మానం

**సూర్య వేల్పూర్**

ఆంధ్రప్రదేశ్ లో అక్టోబర్ 2 న స్వచ్ఛతన్ అమరావతి లో రన్నర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మారథాన్ కు రేస్ అంబాసిడర్ గా వేల్పూరు కు చెందిన గుగ్గిల్ అశోక్ ఎంపిక కావడంతో ఆదివారం రెడ్ రోజ్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ సీనియర్ సభ్యుడు గంగాధర్ గౌడ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో నిర్వహిస్తున్న మారథాన్ అంబాసిడర్ గా అశోక్ ఎంపిక కావడం గ్రామానికి ఎంతో గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ రోజ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

**సూర్య వేల్పూర్**

వేల్పూర్ మండలం రామన్నపేట గ్రామంలోని శనివా రం రాత్రి రెండు గంటల సమయంలో ఎలాంటి ప్రభుత్వా అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొని పోలీస్ స్టేషన్ తరలించి నట్లు మోర్తాడు ఏ ఎస్ఐ గోపాల్ తెలిపారు. రాత్రి వేళ రామన్నపేట వాగు నుంచి జాగిర్యాల్ వైపు వెళుతుం డగా పట్టుకున్నట్లు ఆయన తెలిపారు .